క్లుప్తంగా

వేయిస్తంభాల దేవాలయంలో రాములోరి కల్యాణం

● ముగిసిన వసంత నవరాత్రోత్సవాలు



హన్మకొండ కల్చరల్ : వరంగల్ నగరంలోని వేయిస్తంభాల దేవాలయంలో బుధవారం ఉదయం శ్రీసీతారాముల కల్యాణాన్ని అత్యంతవైభవంగా నిర్వహించారు. ప్రధానార్చకులు గంగు ఉపేంద్రశర్మ ఆధ్వర్యంలో అర్చకులు సందీప్ శర్మ , ప్రణవ్‌లు ఉదయంనుంచి ప్రాతఃకాల పూజలు, రుద్రేశ్వరస్వామికి రుద్రాభిషేకం నిర్వహించారు. అనంతరం శ్రీసీతారామచంద్రస్వామివారి నవరాత్రి మహోత్సవాల ముగింపు సందర్భంగా ఉద్వాసన పూజ చేశారు. అనంతరం శ్రీఆంజనేయ లక్ష్మణ సమేత శ్రీసీతారాముల స్వామివార్లకు మంగళస్నానం, నూతన వస్త్ర అలంకరణ, భాసికాధారణ జరిపారు. శ్రీసూక్త పురుషసూక్త మన్యుసూక్త మూలమంత్రాలతో తొమ్మిదిరోజులుగా నిర్వహిస్తున్న సుదర్శన హోమం క్రతువు నిర్వహించి మహాపూర్ణాహుతి చేశారు. వేదపండితులు గుదిమెల్ల విజయకుమారాచార్యులు, గంగు మణికంఠశర్మలు ఉత్సవ మూర్తులను పూలతో అలంకరించి వివాహవేదికపై ప్రతిష్ఠించారు. విశ్వక్సేనారాధన, పుణ్యాహవచనం, మంటపారాధన, నవగ్రహారాధన, కలశస్థాపన చేశారు. అనంతరం మంగళవాయిద్యాలు మోగుతుండగా శ్రీసీతారాముల కల్యాణ క్రతువును వేదోక్తంగా నిర్వహించారు. మంగళశాసనాలు నిర్వహించి అభిజిత్ లగ్న సుమూహూర్త సమయంలో జీలకర్ర బెల్లంధారణ, దేవతాపాదప్రక్షాలన పూజ చేశారు. గంగు ఉపేంద్రశర్మ శ్రీసీతారామచంద్రస్వామి వారల గుణగణాలను వివరిస్తుండగా మాంగళ్య తంతునానే ... అంటూ మంగళసూత్రాన్ని శ్రీరాముల వారి కరకమలాలకు తాకించి సీతమ్మ వారి మెడలో అలంకరించారు. పుష్పాలంకరణ, తలంబ్రాల కార్యక్రమం నిర్వహించి వధూవరులకు మహానివేదన, మహాహారతి సమర్పించారు. భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి వివాహతంతును తిలకించారు. భక్తులందరికి వడపప్పు, బెల్లంపానకం ప్రసాదాలు పంపిణీ చేశారు. సీతమ్మ తరఫున ప్రముఖ న్యాయవాది కర్రె రవీంద్రనాథ్, వసంత దంపతులు, శ్రీరాముని తరఫున హనుమకొండ ఏసీపీ దేవేందర్‌రెడ్డి దంపతులు పట్టువస్త్రాలు సమర్పించారు. దాత రవీంద్రనాథ్ అధ్వర్యంలో భక్తులకు అన్నప్రసాదాల వితరణ చేశారు. కార్యక్రమంలో దాత విజయరాజ్ దంపతులు, పట్టణ ప్రముఖులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ ఎస్సీసెల్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా పత్తి కుమార్



వరంగల్: వర్ధన్నపేట నియోజకవర్గం 14వ డివిజన్ ఏనుమాములలోని బాలాజీనగర్‌కు చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు పత్తి కుమార్ పార్టీ ఎస్సీ సెల్ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా నియమితులయ్యారు. ఈమేరకు రాష్ట్ర ఎస్సీ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు ప్రీతం జారీ చేసిన నియామక పత్రాలను పత్తి కుమార్‌కు జిల్లా పార్టీ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ బుధవారం అందజేశారు. కాగా, తన నియామకానికి సహకరించిన వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్.నాగరాజు, నాయకులు, కార్యకర్తలకు కుమార్ కృతజ్ఞతలు తెలిపారు.

ఫార్మసిస్టుల సంక్షేమ సంఘం జిల్లా కార్యదర్శిగా బుచ్చిబాబు



ఖిలా వరంగల్: ఫార్మసిస్టుల సంక్షేమ సంఘం హనుమకొండ జిల్లా ప్రధాన కార్యదర్శిగా వరంగల్ శివనగర్‌కు చెందిన ఎ.బుచ్చిబాబు నియమితులయ్యారు. ఈమేరకు బుచ్చిబాబుకు సంఘం వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షుడు బత్తిని సత్యనారాయణ గౌడ్ బుధవారం నియామక పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా బుచ్చిబాబు మాట్లాడుతూ ఫార్మసిస్టుల సంక్షేమానికి కృషి చేస్తానని అన్నారు. తన నియామకానికి సహకరించిన ఫార్మసిస్ట్ రాష్ట్ర కమిటీ ప్రతినిధులకు కృతజ్ఞతలు తెలిపారు.

గాంధీ విగ్రహం గద్దె ధ్వంసం



హసన్‌పర్తి: హసన్‌పర్తి మండలం అన్నాసాగరంలోని గాంధీ విగ్రహం గద్దె ధ్వంసమైంది. అక్రమంగా మొరం తరలిస్తున్న ట్రాక్టర్ ఢీకొనడంతో గద్దె ధ్వంసమైనట్లు స్థానికులు చెబుతున్నారు. ఈ విషయంపై పోలీసులకు సమాచారం ఇచ్చారు. అయితే, పోలీసులు మాత్రం సంఘటన స్థలానికి చేరుకుని గద్దెను పరిశీలించి వెళ్లారే తప్ప సదరు ట్రాక్టర్ నిర్వాహకుడిపై చర్యలు తీసుకోలేదనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి. నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

విజయగణపతి నగర్‌లో కల్యాణాన్ని తిలకిస్తున్న భక్తులు



వరంగల్ గోవిందరాజులు గుట్టపై తిరుకల్యాణోత్సవం



మెట్టుగుట్టపై కల్యాణ వేడుకలో పాల్గొన్న ఎమ్మెల్యే నాగరాజు, భక్తులు



నేత్రపర్వంగా రాములోరి కల్యాణం

సీతారాముల కల్యాణ వేడుకలు నగర వ్యాప్తంగా బుధవారం ఘనంగా జరిగాయి. అర్చకులు తమ మంత్రోచ్చరణల మధ్య నేత్రపర్వంగా కల్యాణ తంతును నిర్వహించారు. ప్రజాప్రతినిధులు, అధికారులు సీతారాములుకు వస్త్రాలు సమర్పించారు. భక్తులకు నిర్వాహకులు అన్నదానం చేశారు.

- సాక్షి నెట్‌వర్క్



రెవెన్యూకాలనీలో ఎమ్మెల్యే రాజేందర్‌రెడ్డి



వరంగల్ జీఎంఆర్ అపార్ట్‌మెంట్‌లో..



శ్రీశివశక్తి వినాయక మందిర్‌లో..



కాజీపేట జూబ్లీమార్కెట్‌లో..



కొత్తూరు భక్తాంజనేయస్వామి ఆలయంలో..



కాజీపేట జంక్షన్‌లోని రైల్వే దేవాలయంలో..



న్యూశాయంపేట భక్తాంజనేయ దేవాలయంలో..



వరంగల్ చింతల్‌లో సీతారాముల కల్యాణం..



హనుమకొండ గాంధీనగర్ కాలనీలో..



మల్లికాంబ మనోవికాస కేంద్రంలో..



లేబర్‌కాలనీ పంచముఖ నాగవీరేశ్వరాలయంలో..



పద్మాక్షి కాలనీలోని పద్మాక్షి దేవాలయంలో..



వడ్డేపల్లిలోని అభయాంజనేయుడి ఆలయంలో..



22వ డివిజన్ హనుమాన్ దేవాలయంలో..



మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేస్తున్న కిట్స్ వాకర్స్



వినాయకనగర్ కాలనీలో అన్నదానం చేస్తున్న కాలనీ కమిటీ సభ్యులు



మడికొండ వాల్మీకి ఆలయంలో సీతారాముల కల్యాణాన్ని వీక్షిస్తున్న భక్తులు



గణేష్‌నగర్‌లోని అభయాంజనేయ స్వామి దేవాలయంలో కల్యాణ వేడుకలు



ప్రశాంత్‌నగర్‌లో కోలాటం ఆడుతున్న బీజేపీ వరంగల్ ఎంపీ అభ్యర్థి రమేష్

నామినేషన్ల స్వీకరణకు ఏర్పాట్లు చేయాలి



వీసీలో పాల్గొన్న కలెక్టర్ పట్నాయిక్, అధికారులు

హన్మకొండ అర్బన్ : పార్లమెంట్ ఎన్నికల నామినేషన్ల స్వీకరణకు రిటర్నింగ్ అధికారులు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్‌రాజ్ అధికారులను ఆదేశించారు. కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, ఎన్నికల నోడల్ అధికారులతో బుధవారం హైదరాబాద్ నుంచి ఆయన వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా వికాస్‌రాజ్ మాట్లాడుతూ ఈనెల 18 (గురువారం) నుంచి ప్రారంభం కానున్న నామినేషన్ల స్వీకరణ ప్రక్రియకు ఎన్నికల సంఘం నియమ నిబంధనల ప్రకారం రిటర్నింగ్ కార్యాలయాల వద్ద అన్ని ఏర్పాట్లు చేయాలని పేర్కొన్నారు. 28న రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో ఈవీఎంల ర్యాండమైజేషన్ ప్రక్రియ చేపట్టాలన్నారు. అదేవిధంగా సర్వీస్ ఓటర్లు, పోస్టల్ బ్యాలెట్, డైలీ రిపోర్ట్, నామినేషన్ల ప్రక్రియకు సంబంధించిన పలు అంశాలను అధికారులకు వివరించారు. హనుమకొండ కలెక్టర్ సిక్తా పట్నాయక్, అదనపు కలెక్టర్ రాధికాగుప్తా, ట్రెయినీ కలెక్టర్ శ్రద్ధాశుక్లా, డీసీపీ ఎం ఎ.బారి, డీఆర్‌ఓ వైవీ.గణేష్, జెడ్పీ సీఈఓ విద్యాలత, డీఆర్‌డీఓ నాగపద్మజ, ఆర్‌డీఓలు నారాయణ, వెంకటేష్, నోడల్ అధికారులు పాల్గొన్నారు.

ఎన్నికలపై టీచర్ అవగాహన



విద్యారణ్యపురి: హనుమకొండ నయింనగర్‌లో నివాసం ఉండే ప్రభుత్వ ఉపాధ్యాయుడు కూరపాటి సత్యప్రకాశ్‌రావు పార్లమెంట్ ఎన్నికలపై వినూత్నంగా అవగాహన కల్పిస్తున్నారు. ఈ మేరకు బుధవారం ఆయన ఆహ్వానపత్రికను విడుదల చేసి మాట్లాడారు. మే 13న ఉదయం 7 నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు సమీపంలో ఏర్పాటు చేసిన పోలింగ్ బూత్‌లో ఓటర్లు తమ ఓటుహక్కు వినియోగించుకోవాలని కోరారు. ఓటరు మహాశయులకు విన్నపం, ఎలాంటి కానుకలు ఇవ్వొద్దు, తీసుకోవద్దు అంటూ ఆహ్వాన పత్రికలో ప్రధానంగా పేర్కొన్నారు. మన భవిష్యత్ కోసం ప్రజాప్రతినిధులను ఎన్నుకునేందుకు ఓటు హక్కును వినియోగించుకోవాలని విజ్ఞప్తి చేశారు. బాధ్యతను నిర్వర్తించి, ప్రజాస్వామ్య పరిరక్షణకు మీఆశీస్సులు అందించాలని కోరారు. ప్రస్తుతం సత్యప్రకాశ్‌రావు పెద్దపల్లి జిల్లా కాల్వశ్రీరాంపూర్ పాఠశాలలో ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్నారు.

నేటినుంచి లోక్‌సభ నామినేషన్ల స్వీకరణ



వీడియో కాన్ఫరెన్స్‌లో వరంగల్ కలెక్టర్ ప్రావీణ్య, అదనపు కలెక్టర్లు, అధికారులు

- అన్ని ఏర్పాట్లు పూర్తి చేశాం: వరంగల్ ఆర్‌ఓ, కలెక్టర్ ప్రావీణ్య
- ఏఆర్‌ఓ, నోడల్ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్
- సభలు, వాహనాల ప్రచారం అనుమతులతోపాటు పలు అంశాలపై సమీక్ష

ఖిలా వరంగల్: లోక్‌సభ ఎన్నికలకు గురువారం నోటిఫికేషన్ వెలువడనుంది. అదేరోజు నుంచి అభ్యర్థుల నుంచి నామినేషన్లను స్వీకరించనున్నారు. 25వ తేదీ వరకు దాఖలుకు అవకాశం ఉంది. అభ్యర్థులు నామినేషన్ పత్రాలను వరంగల్ జిల్లా రిటర్నింగ్ అధికారి కార్యాలయం నుంచి ఉచితంగా పొందవచ్చు. సెలవులు మినహా మిగిలిన రోజుల్లో ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 3గంటల వరకు నామినేషన్లను స్వీకరిస్తారు. వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గానికి సంబంధించి వరంగల్ కలెక్టరేట్‌లో, మహబూబాబాద్ స్థానానికి సంబంధించి మహబూబాబాద్ కలెక్టరేట్‌లో అభ్యర్థులు నామినేషన్లు సమర్పించాల్సి ఉంటుంది.

అధికారులు సమన్వయంతో పనిచేయాలి

పార్లమెంట్ ఎన్నికలు సజావుగా నిర్వహించేందుకు ఎన్నికల నోడల్ అధికారులు, సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ ప్రావీణ్య ఆదేశించారు. బుధవారం కలెక్టరెట్ నుంచి పార్లమెంట్ నియోజక పరిధిలోని 7అసెంబ్లీ సెగ్మెంట్లలోని అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులు, ఈఆర్‌ఓలు, ఏఈఆర్‌ఓలు, జిల్లా నోడల్ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి పలు అంశాలపై సమీక్ష నిర్వహించారు. ఎన్నికల ప్రచారం చేసే అభ్యర్థుల వాహనాల అనుమతులకు సువిధ ద్వారా రిటర్నింగ్ అధికారి పరిధిలో మంజూరు చేయాలని, సభలు, సమావేశాలకు సంబంధిత అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులు లేదా ఎన్నికల అధికారుల స్థాయిలో మంజూరు చేయాలన్నారు. ఎస్‌ఎస్‌టీలు గురువారం ఉదయం నుంచి విధులు నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల్లో లైవ్ వెబ్ కాస్టింగ్ ఏర్పాట్లు చేయాలన్నారు. అధికారులు సకాలంలో రోజువారీ నివేదికలు సమర్పించాలని ఆదేశించారు. పోస్టల్ బ్యాలెట్ ఫారం 12 స్వీకరణ, అత్యవసర సర్వీసెస్, వృద్ధులు, దివ్యాంగుల హోం ఓటింగ్ ఈ నెల 25లోగా పూర్తి చేయాలని సూచించారు. ప్రతి పోలింగ్‌కేంద్రంలో వీల్ చైర్లతోపాటు వలంటీర్లను అందుబాటులో ఉంచుకోవాలన్నారు.

పొరపాట్లు జరగొద్దు..

నామినేషన్లు స్వీకరణలో ఎలాంటి పొరపాట్లకు తావివ్వకుండా అధికారులు, సిబ్బంది జాగ్రత్తగా విధులు నిర్వహించాలని కలెక్టర్ ప్రావీణ్య ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన మాక్ (ట్రయల్) నామినేషన్ల స్వీకరణ ప్రక్రియను ఆమె పరిశీలించారు. ఆయా కార్యక్రమాల్లో అదనపు కలెక్టర్ సంధ్యారాణి, డీఆర్‌ఓలు శ్రీనివాస్, వైవీ గణేష్, డీఎస్ వెంకన్న, రోహిత్ సింగ్, నారాయణ, వెంకటేష్, సీదం దత్తు, మంగీలాల్, జిల్లా నోడల్ అధికారులు రామిరెడ్డి, సంజీవరెడ్డి, పుష్పలత, సౌజన్య, శ్రీకాంత్, విశ్వనారాయణ, రమేశ్, చంద్రశేఖర్, ఏఓ శ్రీకాంత్, తహసీల్దార్లు ఇక్బాల్, విజయ్‌సాగర్, బండి నాగేశ్వర్‌రావు, డీటీ రంజిత్ పాల్గొన్నారు.

అభ్యర్థుల నిబంధనలు..

- ఒక్కో అభ్యర్థి నాలుగు సెట్ల నామినేషన్లు దాఖలు చేయొచ్చు.
- అభ్యర్థి వెంట నలుగురికి మాత్రమే అనుమతి ఉంటుంది.
- జాతీయ, రాష్ట్ర రాజకీయ పార్టీల తరఫున పోటీ చేసే అభ్యర్థులకు వారు పోటీ చేసే నియోజకవర్గంలోని ఎవరైనా ఒక ఓటరు ప్రతిపాదించాల్సి ఉంటుంది.
- రిజిస్టర్డ్ రాజకీయ పార్టీల తరఫున, స్వతంత్ర అభ్యర్థులకు 10మంది ఓటర్లు అభ్యర్థిని ప్రతిపాదించాలి.
- పోటీ చేసే అభ్యర్థులు వేరే లోక్‌సభ సెగ్మెంట్‌కు చెందిన వారైతే తప్పనసరి వారి అసెంబ్లీ నియోజకవర్గ ఈఆర్‌ఓ నుంచి ఓటరు ధ్రువీకరణ పత్రం సమర్పించాలి.
- అభ్యర్థులు గరిష్టంగా రూ.95లక్షల వరకు ఎన్నికల్లో ఖర్చు చేయవచ్చు.
- సంబంధిత బ్యాంకు ఖాతా లావాదేవీల ఆధారంగానే అభ్యర్థులు వ్యయాన్ని లెక్కిస్తారు.
- నామినేషన్ పత్రంలోని పార్ట్-3ఏ లో క్రిమినల్ కేసుల వివరాలు పొందుపర్చాలి.
- ప్రచార సభలు, సమావేశాలు, ర్యాలీలకు ముందస్తుగానే దరఖాస్తు చేసుకుని అనుమతి పొందాలి.
- కరపత్రాలు, పోస్టర్లు, ఫ్లెక్సీల విషయంలో సెక్షన్ 127-ఏ సూచనలు పాటించాలి.
- ప్రచార కార్యక్రమాలు, సభలు, సమావేశాలకు సువిధ పోర్టల్‌లో దరఖాస్తు చేసుకోవాలి.

మజ్జిగ పంపిణీ చేసిన ముస్లింలు



మజ్జిగ పంపిణీ చేస్తున్న ముస్లింలు

కాజీపేట: కాజీపేట అభయాంజనేయస్వామి దేవాలయం ఆవరణలో సీతారామ కల్యాణ మహోత్సవాన్ని పురస్కరించుకుని భక్తులకు పీసు కమిటీ సభ్యులు (ముస్లింలు) బుధవారం మజ్జిగ పంపిణీ చేశారు. పీస్ కమిటీ అధ్యక్షుడు సయ్యద్ సర్వర్ ఆధ్వర్యంలో భక్తులకు మజ్జిగ అందజేశారు. కార్యక్రమంలో బి.రంజిత్ కుమార్, నాగవెల్లి శ్రీధర్, మహమూద్, పాము రాజేష్, రైస్, బి.వినయ్ తదితరులు పాల్గొన్నారు.

సైలెన్సర్లు మార్పిడి చేస్తే చర్యలు



కాజీపేట పీఎస్‌లో పట్టుబడిన వాహనాలు

కాజీపేట: ద్విచక్ర వాహనాల సైలెన్సర్లను మార్పిడి చేసి రహదారులపై తిరుగుతూ భయకరమైన శబ్దాలతో ప్రజలను భయభ్రాంతులకు గురిచేయడానికి ప్రయత్నిస్తే సదరు వాహనదారులపై కఠిన చర్యలు తీసుకుంటామని ట్రాఫిక్ సీఐ నాగబాబు హెచ్చరించారు. సైలెన్సర్లు మార్చిన ఏడు వాహనాలను కాజీపేట ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్‌లో స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆ వాహనాల సైలెన్సర్లను తొలగించారు. వాహనాలపై తిరుగుతూ పట్టుబడిన యువకులకు సీఐ కౌన్సెలింగ్ నిర్వహించారు.

ఓటుహక్కును వినియోగించుకోవాలి



కవాతు నిర్వహిస్తున్న పోలీసులు

మడికొండ: రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలు తమ ఓటు హక్కును నిర్భయంగా వినియోగించుకోవాలని మడికొండ ఎస్‌హెచ్‌ఓ ప్రతాప్ పిలుపునిచ్చారు. మడికొండ పోలీసు స్టేషన్ పరిధిలోని మడికొండ, కడిపికొండ, భట్టుపల్లి తదితర గ్రామాల్లో పోలీసులు బుధవారం కవాతు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతాప్ మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ఓటుహక్కు ఓ వజ్రాయుధం లాంటిదని అన్నారు. ఎలాంటి ప్రలోభాలకు గురికావొద్దని సూచించారు. ఓటుహక్కు ఎంతో విలువైందని దాన్ని డబ్బులకు, మద్యానికి అమ్ముకోవద్దని వివరించారు. ఈ కార్యక్రమంలో ఎస్సైలు రాజబాబు, దివ్య, పోలీసు సిబ్బంది, పారామిలటరీ ఫోర్స్ సిబ్బంది పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్ అభ్యర్థిని ఎంపీగా గెలిపించాలి



ప్రచారం నిర్వహిస్తున్న వినయ్‌భాస్కర్

కాజీపేట: రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్‌ఎస్ అభ్యర్థి డాక్టర్ సుధీర్ కుమార్‌ను ఎంపీగా గెలిపిస్తే తెలంగాణ రాష్ట్ర సమస్యలపై ఢిల్లీలో గళం వినిపించడానికి అవకాశం ఉంటుందని బీఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షుడు దాస్యం వినయ్‌భాస్కర్ అన్నారు. కారు గుర్తుకు ఓటేసి గెలిపించాలని కోరుతూ సుధీర్ కుమార్‌తో కలిసి కాజీపేట ప్రధాన రహదారుల్లో బుధవారం ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వినయ్‌భాస్కర్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ హామీలకు ప్రజలు మరోమారు మోసపోవద్దని విజ్ఞప్తి చేశారు. ప్రచారంలో కుడా మాజీ చైర్మన్ సుందర్‌రాజ్ యాదవ్, నార్లగిరి రమేష్, కొండ్ర శంకర్, బి.వినయ్, మహమూద్, పాము రాజేష్, తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ అభ్యర్థి అరూరిని గెలిపించాలి



19వ డివిజన్ ప్రచారం చేస్తున్న ప్రదీప్‌రావు

కాశిబుగ్గ: బీజేపీ వరంగల్ పార్లమెంట్ ఎంపీ అభ్యర్థి అరూరి రమేష్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఎర్రబెల్లి ప్రదీప్‌రావు కోరారు. 19వ డివిజన్ 143 బూత్‌లో బుధవారం ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీజేపీతోనే దేశాభివృద్ధి సాధ్యమవుతుందని, జరగబోయే పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీని గెలిపించాలని కోరారు. అభివృద్ధి, సంక్షేమానికి కేంద్రం కృషిచేస్తోందన్నారు. పార్టీ అభ్యర్థి గెలుపునకు ప్రతీఒక్క కార్యకర్త కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు ఎరుకుల రఘునారెడ్డి, ఎల్లబోయిన హరీష్, ఓం ప్రకాష్, బ్రహ్మచారి, వెంకటేష్, ప్రభాకర్, మధుకర్, తదితరులు పాల్గొన్నారు.

స్నేహితుడి కుటుంబానికి చేయూత



హసన్‌పర్తి: అనారోగ్య సమస్యలతో ఇటీవల మరణించిన హసన్‌పర్తికి చెందిన గుడికందుల చంద్రయ్య కుటుంబానికి క్లాస్‌మెంట్స్ (1988 -99 ఎస్‌ఎస్‌సీ బ్యాచ్) చేయూతనిచ్చారు. ఈమేరకు మృతుడి కుటుంబ సభ్యులకు రూ.21 వేల విలువగల చెక్కును బుధవారం అందించారు. బాధిత కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో ఆకుతోట రమేష్, గడ్డం వెంకటేశ్వర్లు, సుదర్శన్, మాటేటి కుమారస్వామి, భిక్షపతి, రామరాజు, స్వామి తదితరులు పాల్గొన్నారు.